నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | ఏప్రిల్ 08.2025 | www.navatelangana.com

మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ

- మండల విద్యాధికారి నాగ్యనాయక్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడకు దోహదపడుతుందని మండల విద్యాధికారి నాగ్యనాయక్ అన్నారు.నవాబ్ పేట్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ముందు మండల విద్యాధికారి నాగ్యనాయక్, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి 20 మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ భాద్యతగా తీసుకోవాలని సూచించారు.మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడకు దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శి యాదయ్య, విజయ్ కుమార్ గౌడ్ పీఆర్టీయు టీజీ మండల అధ్యక్ష,కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, రామకృష్ణ,యూటీఎఫ్ కిసాన్, వివిధ సంఘాల రాష్ట్ర కార్యవర్గం శ్రీనివాస్, భూపతి సింగ్,శ్రీనివాస్ సీఆర్పీ జనార్ధన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు: అల్ ఫైజ్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా

నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని అల్-ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తమ సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు విద్య ముఖ్యమని అన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చడంలో విద్యా వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యతో పాటు, సాంకేతిక విద్యను కూడా చేర్చాలని, .ప్రాథమిక విద్యలో మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.విద్య వల్ల,పిల్లలు తమ జీవితాలకు మాత్రమే కాకుండా సమాజంలో నైతికత, నాగరికత సరైన దిశను తెలుసుకుంటారని తెలిపారు.పిల్లలు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నుండి నైతిక శిక్షణ పొందుతారని అన్నారు. పిల్లలను ప్రోత్సహించడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.పిల్లలు మొదట తమ ఇంటి వాతావరణం నుండే నేర్చుకుంటారన్నారు. పిల్లలను దేశ నాయకులుగా, న్యాయవాదులుగా, వైద్యులుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నాయకులుగా, ప్రభుత్వ భాగస్వాములుగా, పార్లమెంటులో గొంతు వినిపించేవారిగా, న్యాయ కుర్చీలో కూర్చునేవారిగా,సమాజం గురించి పట్టించుకునేవారిగా,చూడాలనుకుంటే వారిలో విద్య ప్రాధాన్యతను పెంపొందించాల్సిన అవసరముందన్నారు.

రైతు పండించిన ప్రతి గింజను కొంటాం :ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రైతు పండించిన ప్రతి గింజను కొంటాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ మండలం మన్యంకొండ గేట్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు వరి వేస్తే ఉరేనని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరి వేస్తే పండుగ అయ్యిందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాల్లో సంతోషం నింపామన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలతో రైతులను రాజులను చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని ఆయన చెప్పారు. రైతులు సన్న రకం వడ్లు వేయమని ప్రభుత్వం సూచించిందని, రైతులు కూడా ప్రభుత్వం మీద భరోసాతో సన్న రకం వడ్లు పండించారన్నారు.రైతులు సన్న వడ్లు పండించినందుకు గిట్టుబాటు ధర కల్పించామన్నారు. రైతుల నుంచి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రేషన్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పుడు కూడా సన్న వడ్లు పండించిన ప్రతి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పీఏసీఎస్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ధర్మపూర్ నర్సింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ఓబ్లాయిపల్లి మోహన్‌రెడ్డి, గోవింద్‌యాదవ్, వెంకట్ రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డలకు ప్రథమ చికిత్స

నవతెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం లింగంపేట గ్రామంలో బొగ్గుల పని చేసే కూలి రమాదేవి ప్రసవపు నొప్పులతో బాధపడుతూ 108 సిబ్బంది వారు పని చేసే చోటనే ప్రసవించింది ప్రసవ అనంతరం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం తర్వాత తల్లికి ప్లాసెంట (మావి) రాకపోవడం వల్ల 108కి కాల్ చేశారు. అక్కడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది అక్కడే తల్లికి చికిత్స అందించి ప్లాసెంటాను వేరుచేసి జడ్చర్ల ఏరియా హాస్పిటల్ కి తరలించి సకాలంలో చికిత్సను అందించారు. దినివల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈఎంటి డానియల్ ప్రథమ చికిత్స అందించడం జరిగింది. పైలెట్ రామ్ రెడ్డి సహ కారంతో సకాలంలో ఆసుపత్రిలో చేర్చారు. 108 సిబ్బంది కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

సమస్యలు పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్
- దివిటీపల్లి డబుల్ బెడ్‌రూమ్స్‌లో వసతులు కరువు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పట్టణ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. సోమవారం పట్టణ స్థానిక సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ వీరన్న పేట నుంచి చక్కని రాయి వరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సరైన రోడ్డు సౌకర్యం లేదని అన్నారు. రోడ్డు పక్కన లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. . డబల్ బెడ్ రూమ్ లో దగ్గర డ్రైనేజీ పైపులు పగిలి దుర్గంధమైన వాసన వస్తుందని అన్నారు. కేటీఆర్ 2020లో వచ్చినప్పుడు జెడ్పి హాల్లో డబల్ బెడ్ రూమ్ ల పంపిణీ కోసం డిప్పు తీసిన డిప్ లో 34 మందికి టోకెన్లు నెంబర్ ప్రకారం వారి ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు,ఇటీవల ఇళ్లను కాల్ చేయమని అధికారులు వేధించడం అన్యాయమని ఆరోపించారు. డిప్‌లో పేర్లు వచ్చిన వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీవిటి పల్లె డబుల్ బెడ్ రూంల దగ్గర కు రోడ్డు సౌకర్యం లేదని, తక్షణం రోడ్డు సౌకర్యం డిమాండ్ చేశారు, . రైల్వే అండర్ బ్రిడ్జి నుండి డబల్ బెడ్ రూమ్ ల వరకు సీసీ రోడ్డు వేయాలన్నారు. ఆంజనేయస్వామి టెంపుల్‌లో,అక్కడ నివాస గృహాలకు నీరు అందరం లేదన్నారు. గృహాలకు పైప్ లైన్ వేసిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. జీ33-38, బీ-16/363 ఇండ్ల ముందు లెట్రిన్ పైపులు నుండి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఇక్కడి నుంచి టౌన్ కు పనుల కోసం వెళ్లే వారికి ప్రయాణ సౌకర్యం లేదన్నారు. రోజు చేసుకునే కూలీ నుండే ఆటోకు ఒక్కొక్కరికి వంద రూపాయల ఖర్చు అవుతుం దన్నారు. ఇది పేదలకు చాలా ఇబ్బంది కావున ఆర్టీసీ బస్సు ఉదయం సాయంత్రం రెండు, మూడు ట్రిప్పులు నడిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ స్కూలు, ఆశ, అంగన్వాడీ సెంటర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సీపీఐ(ఎం) పార్టీ టౌన్ కార్యదర్శి బొల్లె చంద్రకాంత్ మాట్లాడుతూ 11వ వార్డు పాత పాలమూరు దళితవాడ రోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం చిన్న పైపులు వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు ఎర్రకుంట నుండి వచ్చే నీరు ఇళ్లల్లోకి రాకుండా కాల్వ వెడల్పు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేశారు. పీర్లబావి మోటార్ లైన్ ఏరియాలో రోడ్డు శిథిలావస్థలో ఉందన్నారు. దీన్ని పునర్నిర్మానం చేసి, డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సీపీఐ(ఎం) టౌన్ నాయకులు రాజ్ కుమార్, తిరుమలయ్య, రామకృష్ణ, కురుమయ్య, జయమ్మ,రాజు, నాగేశ్వరి అనీఫా, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన 511 మంది లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఒక్క లబ్దిదారుడికి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని, రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని ఆయన ఆరోపించారు. రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అంద లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద ప్రజలు వినియో గించుకో లేక పోయారని అందువల్ల వారు ఆర్థికంగా కూడా చాలా నష్టపో యారని ఆయన మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వం గౌరవ రేవంత్ రెడ్డి సారథ్యంలో అధికారం లోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నా రని ఆయన గుర్తు చేశారు. విద్య, వైద్యం, ఉపాధి పైన అధిక శ్రద్ధ చూపిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలు అందిస్తున్నాం అని అన్నారు. గత 75 సంవత్సరాల కాలంలో ఎన్నడూ సాధ్యం కానిది ప్రజా ప్రభుత్వం లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తు న్నట్లు ఆయన తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యాన్ని అందరూ తప్పకుండా వాడు కోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐఎన్టీయుసి రాములు యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, అవేజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఖాజా పాషా,చిన్న, మోసిన్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, అర్షద్ అలి,కిషన్ నాయక్, గోవింద్ యాదవ్, మల్లు అనిల్ కుమార్ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదు సత్వరమే పరిష్కారం : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధి కారులు ఇందిరమ్మ గృహాల గ్రౌండింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగు నీరు సమస్య పై సమీక్షించాలని,ఎక్కడైనా సమస్య ఉంటే నిధులు అవసరం ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.పంటల పరిస్థితి, విద్యుత్ సరఫరా పై కూడా దృష్టి పెట్టాలని ఆదేశించారు.రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం పేద కుటుంబాల కార్డ్ దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు.లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని, దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం సరఫరా చేస్తున్నందున పేదలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.దిశ సమావేశం ఈ నెల 16 న మహబూబ్‌నగర్ ఎంపీ అధ్యక్షతన నిర్వహించ నున్నందున కేంద్ర పథకాలు అమలుపై ఆయా శాఖలు పథకాలు ప్రగతి పై నోట్స్ అంద చేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్యకర ఆరంభం ఆశాజనక భవిష్యత్ అనే అంశం పై నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తల్లి గర్భం లో పుట్ట బోయే శిశువు నుండి శిశువు పుట్టే వరకు తల్లి,శిశువు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని, మాతృ శిశు మరణాలను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జడ్పీసీ.ఈఓ వెంకట రెడ్డి,డి.ఆర్‌డీఓ నర్సింహులు,ఆర్‌డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు

రాముని గుడికి విరాళం

- ముందుకొచ్చిన దాతలు
- బాలానగర్ మండల కేంద్రంలో గుడీ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో శ్రీరాముని గుడి నిర్మించేందుకు గ్రామ పెద్దలు శ్రీరామనవమి పురస్కరించు కొని ఒక్కొక్కరు గుడి నిర్మించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు కేఎస్ఆర్ వెంకటరెడ్డి. టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకట చారి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త జగన్నాయక్. ఇప్పలపల్లి గణేష్ గౌడ్ దాతలు ముందుకు వచ్చినట్లు ఇప్పటికే దాదాపు 5లక్షలు అయినట్లు తెలిసింది. త్వరలో గుడి నిర్మాణం పనులు చేపట్టాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్ ను కోరారు.

కాంగ్రెస్ నాయకులు అబద్దాలు ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని పంచాంగల్ తండాలో బీజేపీ బూత్ అధ్యక్షులు ప్రవీణ్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ లో ఇస్తున్నసన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సోమవారంబీజేపీ మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇచ్చే సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1 కేజీ మాత్రమే ఇస్తుందని కానీ కాంగ్రెస్ నాయకులు మేము ఇస్తున్నామయని గొప్పలు చెప్పుకుం టున్నారన్నారు. ఇలాంటి అబద్దాల ప్రచారం మానుకొని,ఇచ్చిన హామీలు పై దృష్టి పెట్టాలని అన్నారు.కార్యక్రమంలోబీజేపీ మండలప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,ఎస్సీమోర్చా మండల అధ్యక్షుడు కావాలి నర్సయ్య, ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్,బాబ్య నాయక్, పురందాస్,నర్య నాయక్, చందర్,లాల్ సింగ్, హెూబ్య నాయక్, సేవ్య నాయక్, పెంట్య నాయక్, ఇంచార్జి రేషన్ డీలర్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ

- రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

1980 లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుండి ప్రజల మధ్యన ఉన్నందుకే ఇవాళ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ అవతరించిందని బీజేపీ రాష్ట్ర కోశాధికారి భండారి శాంతికుమార్ పేర్కొన్నారు. సోమవారం వారి నివాసంపై బీజేపీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా భండారి శాంతికుమార్ మాట్లాడుతూ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలకు అనుగుణంగా సిద్ధాంతం ప్రకారం బీజేపీ ముందుకు వెళ్తుందని ఆయన వ్యాఖ్యానించారు. 1984 వ సంవత్సరంలో కేవలం రెండు స్థానాలలోనే విజయం సాధించిన పార్టీ క్రమక్రమంగా ఎదిగి బలమైన శక్తిగా అవతరించిందని శాంతికుమార్ అన్నారు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసే వారికి బీజేపీలో ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందని ఆయన వివరించారు. విలువల కోసం, సిద్ధాంతాల కోసం పనిచేసే వారు బీజేపీలో ఉన్నారని శాంతికుమార్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు కొండయ్య మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, నంబి రాజు, ఆంజనేయులు,పిల్లి సూర్యనారాయణ, నాగరాజు, మఠం మయుర్నాథ్, కురుమూర్తి, మల్లేష్, కిట్టు, రవి నాయక్, మున్నూర్ రాజు, దోమసాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ మహబూబ్‌నగర్



మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 50 లక్షల రూపాయలతో ముడా నిధులతో సోమవారం మినీ ట్యాంక్ బండ్ పైన హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ , మొత్తం రెండు కోట్ల రూపాయల ముడా నిధులను ఉపయోగించి మినీ ట్యాంక్‌బండ్‌ను అభివృద్ధి చేస్తున్నా మన్నారు. 50 లక్షల రూపాయలతో హైమాస్ట్ విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో కోటి యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైకిల్ ట్రాక్, నడక దారి, గ్రీనరీ, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగు తుం దన్నారు. రానున్న రెండు నెలల లోగా ప్రజలకు మినీ ట్యాంక్ బండ్ అన్ని హంగులతో అందుబాటులో తెస్తా మన్నారు.మహబూబ్ నగర్ పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంలో మినీ ట్యాంక్ బండ్ ఒక విజిటింగ్ స్పాట్ గా , వీలైనంత త్వరగా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఫండ్స్ లేమితో ట్యాంక్ బండ్ అభివృద్ధి మధ్యలోనే ఆగిపోయిం దన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, అవేజ్ , అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శాంతయ్య యాదవ్, ఖాజా పాషా, మునీర్, మోసిన్, ఉమర్ ఫరూఖ్, అంజద్, నాయకులు రామచంద్రయ్య , గులాం జహీర్, పీర్ మహ్మద్ సాదిక్, అజీజ్ అహ్మద్ , చర్ల శ్రీనివాసులు,, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్ బీసీ, సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

- ఎస్ఎల్ బీసీ, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగు తున్నట్లుటన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. సోమవారం ఎస్ ఎల్‌బిసి,టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బందాల ఉన్నతాధి .కారులతో కలిసి సహాయక చర్యలను పర్య వేక్షించారు. ఈ సందర్భంగా సహాయక బందాల ఉన్నతాధి . కారులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ రెట్టింపు సహాయక సిబ్బంది తో పనులను వేగవ ంతం చేయాలని ఆదేశించారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సహాయక బందాలకు శు భాకాంక్షలు తెలియజేశారు.కుటుంబాలతో జరుపుకో వాల్సిన పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందినీ ప్రత్యేకంగా అభినందించారు.ఎస్ఎల్ బీసీ, సొరంగం లో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు ప్రతి రోజూ 20 మీటర్ల మేర చేపడుతూ, స్టీలు భాగాలను కత్తిరిస్తూ టన్నెల్ బయటికి తరలిస్తున్నట్లు తెలిపారు. నిరంత రాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల మోటార్ పంపుల ద్వారా బయటికి పంపింగ్ చేస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశంలో నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం పరిశీలిస్తూ సహాయక బందాలకు అవసరమైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని తెలిపారు.సహాయక సిబ్బందికి కావలసిన సౌకర్యాలను, సామాగ్రిని, పౌష్టికాహారాన్ని అందిస్తున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డిఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చాలి

- టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణలో మిగితా సామాజిక వర్గాల మాదిరిగానే జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చాలని టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం మహబూబ్‌నగర్ జిల్ల కేంద్రంలోని టీఎన్‌జీఓ కార్యాలయంలో టీడబ్ల్యూఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ మాట్లాడారు. ప్రభుత్వాలు ఏవయినా జర్నలిస్టుల పట్ల తమ వైఖరి మార్చు కోవడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో ఫ్రంట్‌వారియర్స్‌గా పనిచేసిన జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఆయన కోరారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి అనేక చట్టాలు వచ్చాయి. రాష్ట్ర శాసన సభలో, పార్లమెంటులో అనేక చట్టాలు రూపుదాల్చాయి కాని జర్నలిస్టుల ఇండ్ల విషయంలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదన్నారు. రాష్ట్రంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారిదిగా ఉంటున్న వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎందుకు వివక్ష చూపుతున్నారో చెప్పాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగ ఎంతో మందికి సమస్యలు వస్తే... రిపోర్టర్లు సమస్యల పరిష్కారానికి మార్గం సూచించే మనం మన సమస్యలను గాలికి వదిలేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఎ. పరిపూర్ణం, రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు, సుకుమార్, బాలు, శ్రీనివాసులు, రఫీ తధితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | ఏప్రిల్ 8, 2025 | www.navatelangana.com

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

ఖమ్మంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో నిర్వహించే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ఎదుట సోమవారం మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక చట్టాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జె.నవీన్, అశోక్ ,సమీర్, అజయ్, కార్తీక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్యాష్ అవార్డు అందజేత



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం 2023-24 పదో తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలో టెన్ బై 10 సాధించిన విద్యార్థులు చరణ్ తేజ, ఏ.అఖిల, బి.శివ, శ్రీకాంత్, ఏ.అఖిలకు ఉపాధ్యాయులు శంకర్, ప్రేమ్ నాయుడు, కృష్ణ నాయక్, శ్రీనివా సులురెడ్డి క్యాష్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాసులు, హేమలత, మహిపాల్ రెడ్డి, శ్రీనివాసులు సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

నవతెలంగాణ-వనపర్తి

ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ సంవత్సరం థీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తులు" ఇది ముఖ్యంగా గర్భిణులు, శిశువుల ఆరోగ్యాన్ని కేంద్రంగా తీసుకుని రూపుదిద్దుకుందన్నారు. గర్భిణులకు సరైన పోషకాహారం, వైద్య అందితే శిశువులు ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ప్రతి శిశువు ఆరోగ్యంగా పుట్టడం, ఎదగడం మన సమాజ భవిష్యత్ నిర్మాణానికి అవసరమన్నారు. మధుమేహం, గుండె జబ్బు, అధిక రక్తపోటు వంటివి మన ఆరోగ్యాన్ని తినేస్తాయని అవి దరి చేరకుండా సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత అవసరమన్నారు. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొటి లేదన్నారు. మన ఆరోగ్యాన్ని సంరక్షించుకుందాం, కుటుంబానికి, సమాజానికి ఆరోగ్యకరమైన జీవితం అందించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి ఝాన్సీ, డాక్టర్ మంజుల , వైద్యాధికారి డాక్టర్ నదియాసాదత్ , డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ వెంకట్, ఆరోగ్య విస్తరణాధికారి నర్సింగరావు, రవీందర్ గౌడ్, జిల్లా ఆశా నోడల్ పర్సన్ జ్యోతి, డీడీఎం గిరిజ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి గర్భిణులు, బాలింతలు, రోగులకు వైద్య సేవలందించాలన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన భోజనం తీసుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ హిమవర్ధన్, కేశవులు, హెచ్ఈ వెంకటేష్, ఎల్‌టి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిలిన యువకులు.. ఏండ్లుగా ఉన్న సమస్య పరిష్కారం



యువకులనుఅభినందిస్తున్న కాలనీవాసులు

నవతెలంగాణ-మదనాపురం

గ్రామాభివృద్ధికి మేము సైతం భాగస్వాములం అంటూ ముందుకు సాగిన యువకులపై ప్రజలు అభినందనలు కురిపిస్తున్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొల్లు గ్రామ హనుమాన్‌నగర్ కాలనిలోని విద్యుత్ స్తంభం ఒరిగి పోయి పది సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. స్తంభాన్ని సరిచేయాలని రాజకీయ నాయకులు, అధికారులకు విన్నవించగా కొత్త స్తంభం ఏర్పాటు చేసినా తీగలు మార్చలేదు. దీంతో కాలనీ వాసులు గ్రామంలో గత కొన్ని నెలలుగా సేవ కార్యక్రమాలు చేస్తున్న యువకుల దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించి వినతి పత్రం అందజేయడంతో సోమవారం విద్యుత్ ఏఈ కొత్త స్తంభానికి తీగలు మార్చారు. దీంతో సమస్య పరిష్కారానికి కృషి చేసిన గ్రామ యువకులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు కావలి అశోక్, ఎర్గటి మహేష్,లక్ష్మణ్,బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్ సేవక్‌కు ఘన సన్మానం



సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న సుబ్రమణ్యం

నవతెలంగాణ- నవాబుపేట

మండల కేంద్రంలో డాక్ సేవక్ సుబ్రమణ్యం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ పోస్టు మాస్టర్ ఎం. నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరై పోస్టల్ సిబ్బందితో కలిసి సుబ్రమణ్యంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రమణ్యం గ్రామీణ డాక్ సేవక్‌గా కొన్ని సంవత్సరాలుగా నిబద్ధతతో సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డి, రామాంజనేయులు, అబ్దుల్, కల్పన, సునీల్, పాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

వరి కోతలు ప్రారంభమైన అన్ని గ్రామ పంచాయతీలు, హ్యాబిటేషన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేసి మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైన అన్ని హ్యాబిటేషన్లలో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, టర్పాలిన్‌లు, గన్ని బ్యాగులు, ధాన్యం శుభ్రం చేసే మిషన్లు లేదా ఫ్యాన్‌లు ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కోపరేటివ్ అధికారి, డీఆర్డీఓ, వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారి కొనుగోలు కేంద్రాలను సందర్శించి కనీస సదుపాయాలు ఉన్నాయా లేవా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దాదాపు 462 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆత్మకూరు, కొత్తకోట, అమరచింత, మదనపూర్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లును తాహసిల్దార్, సివిల్ సప్లై అధికారులు స్వయంగా సందర్శించి మిల్లు సామర్థ్యం, పని చేస్తుందా లేదా అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా పరిశీలించి, బ్యాంక్ డిపాజిట్ వంటి ధృవీకరణ అనంతరమే మిల్లుకు ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. ధాన్యం కేటాయింపుల్లో ఎలాంటి పొరపాట్లు జరిగి నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

యాసంగిలో వనపర్తి జిల్లాలో 148, 596 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగింది. ఇందుకు గాను 4.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని ఇందులో స్థానిక అవసరాలు, నేరుగా మిల్లులకు అమ్ముకోవడం వంటివి పోను దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్నట్లు తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేసి సరిగ్గా ఉన్న మిల్లులకు కేటాయింపు పోను మిగిలిన ధాన్యాన్ని గోదాముల్లో నిలువ చేసే విధంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయాధికారి గోవింద నాయక్, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, కోపరేటివ్ అధికారి బి.రాణి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులను తనిఖీ చేయాలి

జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీపై తాసీల్దార్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడా దొడ్డు, సన్న బియ్యం కలిపి పంపిణీ చేయొద్దని అలా చేస్తే డీలర్ లైసెన్స్ క్యాన్సల్ చేస్తామని హెచ్చరించారు. తాసీల్దార్లు తప్పకుండా రేషన్ షాపులను తనిఖీలు చేయాలని ఆదేశించారు. కొద్ది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాబోతోందని, వాటిని కూడా తాసిల్దారులు సందర్శించి పర్యవేక్షణ ఉంచాలన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డుల ఎంక్వయిరీ ప్రక్రియ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి



వనపర్తి: ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనప కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 30 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్

- ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్
- వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు
- నిరుద్యోగ యువతకు రుణ సదుపాయం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో త్వరలోనే రూ.985 కోట్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకులు వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువగా చేశారని, సమవృజ్జి గురించి మాట్లాడేవారు అవినీతిలో కాకుండా అభివృద్ధిలో సమవుజ్జిగా ఉంటే ఎంతో బాగుండేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు 15 నెలల కాలంలో 1000 కోట్ల అభివృద్ధి పనులు చేశానని మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని కొందరు నాయకులు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన సూచించారు. నియోజకవర్గంలో నిర్మించిన ఏదుల రిజర్వాయర్ తో ఒక్క చుక్క నీరు కూడా నియోజకవర్గానికి రాదని అలాంటి ఏదుల రిజర్వాయర్ నుంచి లింకు కెనాల్ ఏర్పాటుచేసి వనపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పదివేల కోట్ల రూపాయలతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోసం రుణ సదుపాయం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో పలు మండలాలలో 30 పడకల ఆసుపత్రులు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయ లక్ష్యంతో సొంత భవనాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి నిరుపేద సైతం సంపన్నులు తినే భోజనాన్ని తినా లన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరు రేషన్ షాపుల ద్వారా అందించే సన్నబియ్యాన్ని పొందాలని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళా అభ్యున్నత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుబడి ఉందని ఇందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల బలోపే దానికి సంఘాలను భాగస్వామ్యం చేస్తూ ఆర్టీసీ బస్సుల కొనుగోలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే మహిళల భాగస్వామ్యంతో 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులతో పాటు, మండలానికో అధునాతన పాఠశాలలను నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 207 లబ్ధిదారులకు 2,07,24,012 కోట్ల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అదేవిధంగా 791 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు 2,07,63000 విలువైన చెక్కులను ఆయన అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా , మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు కల్వరాల గ్రామాల్లో సోమవారం తాసిల్దార్ వరలక్ష్మితో పాటు రైతు బంధు మాజీ అధ్యక్షులు వల్లభాపురం నారాయణ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్‌రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, మండల రెవెన్యూ అధికారి కురుమూర్తి, జూనియర్ అసిస్టెంట్ రఘు, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్, డీలర్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, మండల నాయకులు రఘునాథ్‌రెడ్డి, భరత్‌రెడ్డి, చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, అఖిల్, మీసాల మోహన్, కుమ్మరి వెంకటస్వామి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మండలంలోని రామన్‌పాడు, కొన్నూర్ గ్రామాల్లో సోమవారం మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యాన్ని డబ్బులు పెట్టి కొనలేని నిరుపేద ప్రజలు ధనవంతుల్లా తినాలనే ఆకాంక్షతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్నో ఏండ్లుగా రామన్‌పాడు గ్రామానికి సరిపడా బియ్యం రాకపో వడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవతో జిల్లా అధికారులు రామన్‌పాడు బియ్యం పెంచారన్నారు. కొన్నురులో నారాయణ రెడ్డి బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ వెంకటనారాయణ, నాయకులు నారాయణ రెడ్డి, మహదేవన్ గౌడ్, శ్రీధర్‌రెడ్డి, జగన్, అంజద్ అలీ, ఖదీర్, హనుమాంరావు, శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి,సాయిబాబా, నాగరాజు,వెంకట్‌స్వామి, డైరెక్టర్లు విజయ్, పావని, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



యన్మన్‌గండ్లలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నవాబుపేట

యన్మన్ గండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం తాసీల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుష్మా, నాయకులు హమీద్, మహేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



దాడి ఘటనపై ఇరువర్గాల ఫిర్యాదు

నవతెలంగాణ- నవాబుపేట

కుదువ పెట్టిన ప్లాట్ దస్తావేజులు ఇవ్వాలని ఒకరిపై దాడి చేయగా, దాడికి సహకరించిన యువకుడి కుటుంబంపై బాధితుడి కుటుంబ సభ్యులు దాడి చేసినట్లు ఒకరినొకరు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన వడ్డె కాశీ మాందువాద శివకుమార్ తండ్రి వద్ద ప్లాట్ దస్తావేజులు కుదవ పెట్టి అప్పు తీసుకున్నాడు. తన తండ్రివద్ద కుదవ పెట్టిన ప్లాట్ దస్తావేజులు ఇవ్వాలంటూ ఆదివారం వడ్డె కాశీ తన స్నేహితుడు సురేష్‌తో కలిసి తనపై దాడి చేసినట్లు శివకుమార్ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా శివకుమార్ భార్య, తల్లి తనభర్తపై ఎందుకు దాడి చేశారని అడగడానికి సురేష్ ఇంటికి వెళ్లారు. ఆయన లేక పోవడంతో వారు తనపై దాడి చేశారని సురేష్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



రాఘవేందర్ గౌడ్(ఫైల్)

నవతెలంగాణ-వీపనగండ్ల

హైదరాబాద్‌లో జరిగినరోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన బొలేరో వాహన డ్రైవర్ మృతి చెందాడు. గోవర్ధనగిరి గ్రామానికి చెందిన మాచర్ల రాఘవేంద్ర గౌడ్ (39) బొలేరో వాహనం (సొంతం) నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం గ్రామానికి చెందిన రైతులు మామిడి కాయ లను హైదరాబాద్ మార్కెట్‌కు తరలించి సోమవారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలో బొలేరో డీసీఎంకు ఢీకొనడంతో రాఘవేంద్రగౌడ్‌కు తీవ్ర గాయాలు కావడంతో అపోలో హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. రాఘవేంద్ర గౌడ్ పొట్టకూటి కోసం సొంతంగా బొలేరో వాహనం తీసుకొని నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారన్నారు. ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో ఆయన కుటుంబం రోడ్డున పడిందన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి కొనుగోలు మార్కెట్ ఉంటే ప్రమాదం జరిగేది కాదని, పాలకుల నిర్లక్ష్యం వల్లే ఆయన మృతి చెందాడన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఉరి వేసుకొని వివాహిత మృతి



నవతెలంగాణ-మదనాపురం

ఉరి వేసుకొని వివాహిత మృతి చెందిన ఘటన మదనాపురం మండలం తిరుమలయ్యపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన బొగ్గు పద్మ (30) క్షణికావేశంతో సోమవారం ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిందన్నారు. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారని తెలిపారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 107 లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కల్యాణలక్ష్మీ, షాదిముభారక్, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ వరలక్ష్మీ, నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

తాసిల్దార్ కార్యాలయం సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు తాసిల్దార్ వరలక్ష్మి స్థానిక నాయకులతో కలసి కల్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, మండల రెవెన్యూ అధికారి కురుమూర్తి, కాంగ్రెస్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, మీసాల మోహన్, భరత్ రెడ్డి, గోపి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

- తొలిరోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి
- జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పేపర్లు మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమైన జవాబు పత్రాల మూల్యాంకనమును 25తరగతి గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది, స్పెషల్ అసిటెంట్లు,50 మందిని అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో నిమగమయ్యారని డిఇఓ తెలిపారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. వీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి దిద్దాల్సివుంటుందని ఆయన తెలిపారు. డిఇఓ స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి మూల్యాంకనం జరుగుతున్న పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించినట్లు డీఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎస్సై

నవతెలంగాణ- తెలకపల్లి

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్ని పోటీ పరీక్షలలో ఉత్తమ స్థాయిలో ఫలితాలు తీసుకుని స్థానిక ఎస్ ఐ బి నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండ, సెల్ ఫోన్లు, టీవీలు చూస్తూ సమయం వృధా చేయ కూడదని, అవసరాలకు మాత్రమే వాటిని వాడాలని మిగతా సమయాలలో వాటిని పక్కకు పెట్టాలని వారు సూచించారు. సిద్ధార్థ మోడల్ పాఠశాల విద్యార్థులు అపెక్స్ ఐఐటి, జేఈఈ మెయిన్స్ వారు నిర్వహించిన ఫలితాలలో 9వ తరగతి నుంచి శ్రీ లలిత 8వ తరగతి నుంచి కే. జోష్న 7వ తరగతి నుంచి టి.నవీన్‌కుమార్ 6వ తరగతి నుంచి ఎం.వైష్ణవి పాఠశాల స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకొని జాతీయస్థాయికి ఎంపిక కావడంపై అభినందించారు. విజేతలకి మెడల్స్ మరియు పాఠశాల విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మారేడు శివశంకర్ హాజరయ్యి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి, కూలీలు కూలీలు గానే మిగిలిపోతున్నారు, కానీ కార్మికులకు చట్టాలు పకడ్బందీగ ఇంతవరకు అమలు కావడం లేదన్నారు. మోటార్ సైకిల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వాలు సహకారంతో లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలని అలాగే ప్రభుత్వ సబ్సిడీల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఈనెల9న నాగర్ కర్నూల్ జిల్లా 2వ,మహాసభను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిస్తున్నాం. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, ఏఐటీయుసి భువన నిర్మాణ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, పల్ల దేవేందర్ రెడ్డి హాజరవుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ జిల్లా కన్వీనర్, చిన్నపాగ శ్రీనివాసులు, ఏఐటియుసి నాయకులు, గొర్ల సత్యం, మండల భవన నిర్మాణ నాయకులు టి.శ్యామ్, బి.శివ, సుదర్శన్, డి.హను మంతు, శ్రీను, తదితర మేస్త్రీలు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ కొల్లాపూర్

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూలు జల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చలో హైదరాబాద్ 219 కోట్ల ట్రైకార్ రుణాలను తక్షణం విడుదల చేయాలని గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమంలో భాగంగా సిద్ధమైన అశోకుని వారి పరివారాన్ని ముక్కుడిగుండం గ్రామం నుండి అరెస్టు చేసి కొల్లాపూర్ పోలీస్ స్టేషనుకు తరలించారు. .రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలి. లేకపోతే లబ్ధిదారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గిరిజన సంఘాల జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కొల్లాపూర్‌లో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

నవతెలంగాణ -కొల్లాపూర్

దైవజనులు పాస్టర్ ప్రవీణ్ పగడాల గారీ సంతాపం నిమిత్తం మన కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం నుండి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ చేశారు. సందర్భంగా కొల్లాపూర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్ సామెల్ పాస్టర్ మరియు కే రాజ్ కుమార్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య చాలా బాధ వేదనకు మమ్మల్ని గురిచేసిందన్నారు.ఈ విధంగా క్రైస్తవుల్ని హత్య చేయడం మన దేశానికి క్షేమం కాదని, ఎందుకంటే హేబేలు హత్య చేయబడ్డాడు. అలాంటి క్రైస్తవులను హింసించడం హత్య చేయడం అది మంచి పని కాదన్నారు.

9న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఈనెల 9వ తేదీన బిజినేపల్లి లో నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముస్లింలు భారీగా తరలి రావాలని మైనారిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న లక్ష్యంతో బిజినేపల్లి ముస్లిం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వట్టెం, వెలుగొండ, మంగనూర్, లేటుపల్లి, గౌరారం, గంగారం, మహాదేవుని పేట, వడ్డేమాన్,పాలెం, గుడ్లనర్వ గ్రామలలో ఆయా గ్రామాల ముస్లింలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మహమ్మద్ తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, అమీర్ అహ్మద్, ఖాదర్ పాషా, అజీమ్, మైనారిటీ నాయకులు మహ్మద్ గఫూర్, మహమ్మద్ అజీజ్, మహమూద్, మార్కెట్ కమిటీ మెంబర్స్ మొహమ్మద్ నసీర్, మహమ్మద్ ఆయుబ్ పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన విగ్రహ ఆవిష్కరణకు సన్నాహాక సమావేశాలు

బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల సంఘాల నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 9న ఆవిష్కరించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవానికి సబండ కులాల ప్రజలు హాజరు కావాలని సన్నాహాక సమావేశాలు చేపట్టినట్లు బీసీ నాయకుడు గంగనమోని కిరణ్, దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకుడు మంగి విజయ్ తెలిపారు. వివిధ కుల సంఘాల నాయకులు, విగ్రహ ఆవిష్కరణ కమిటి సభ్యులు, యువకులు పెద్ద ప్రజలు ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం చేపట్టారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొంటేనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు ఘనంగా ముగిసిన జాతీయ సేవా పథకం వేసవి ప్రత్యేక శిబిరం సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే నే సమాజం లో ప్రత్యేక గుర్తింపుసేవా కార్యక్రమాల్లో పాల్గొంటే నే సమాజం లో ప్రత్యేక గుర్తింపు వస్తుందని బిజిన పల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు అన్నారు. కళాశాలలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్-1 మరియు యూనిట్ -2 ఆధ్వర్యంలో విద్యార్థులచే మండలంలోని మంగనూరు గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన జాతీయ సేవా పథకం వేసవి ప్రత్యేక శిబిరం సోమవారంతో ఘనంగా ముగిసిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కతలప్ప అన్నారు.కార్యక్రమం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు ఎన్ఎస్ఎస్ యూనిట్- 2 ప్రోగ్రాం అధికారి శివ , లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ ప్రజలు, యువకులు, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కతలప్పను సన్మానం

ఏడు రోజులు పాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సజావుగా నిర్వహించు కునేందుకు సహకరించిన బిజినపల్లి మండల ఎంపీడీవో కతలప్పను సోమవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగరాజు శివ లు ఎంపీడీవోను శాలువా కప్పి మెమెంటోను అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులకు ట్వినింగ్ కార్యక్రమంలో ద్వారా ఉన్నత పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య ప్రమాణాలు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి నైపుణ్యంగల అత్యున్నతమైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థుల్లో జీవన ప్రమాణాలు పెంపొందించుట, సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దామని మండల విద్యాధికారి తెలిపారు. సామాజిక స్పృహ కేవలం ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సాయిబాబా, రఘు, రాంబాబు, మనోహర్, లక్ష్మయ్య, శ్రీదేవి, కార్తీక్, సునిత, సీఆర్‌పీలు వెంకటయ్య, పరశురాములు, సురేష్, రమేశ్, లక్ష్మీనారాయణ, సుధాకర్ గౌడ్, జంగయ్య, పరంధాములు, అమరసింహారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సలేశ్వరం జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

- జాతరకు వచే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఏప్రిల్ 11, 12, 13 తేదీలలో సలేశ్వరం జాతర
- నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సలేశ్వరం జాతరకు అధికారులందరూ సమన్వయము తో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో, అదనపు కలెక్టర్,దేవసహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి తో కలిసి జిల్లా లోని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ... చెంచు ప్రజల ఆరాధ్య దైవం సలేశ్వర లింగమయ్య జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 11, 12, 13 తేదీలలో (3 రోజులపాటు) జరుపనున్న నేపథ్యంలో, ప్రజలకు కావలసిన సదుపా యాలను, వసతులను కల్పించాలని,అధికారులను ఆదేశించారు. దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో లోయలలో కొలువై వున్న లింగమయ్య దర్శనార్థం ఇతర రాష్ట్రాల , రాష్ట్రం నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే సలేశ్వరం జాతర కు సంబంధించిన ఏర్పాట్లను, పూర్తి స్థాయిలో చేపట్టాలని, జాతర రోజుల్లో వైద్య అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జాతరలో ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను నిర్వహించడంతో పాటు ఎక్కడ కూడా అపరిశుభ్రత లేకుండా అవసరమైనప చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్, బందోబస్తు, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆర్ డబ్ల్యు ఎస్, అధికారుల్ని ఆదేశించారు. సలేశ్వరం జాతరకు జిల్లాతో పాటు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వస్తారని ప్రజలకు సరిపడ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్ టి సి అధికారులను ఆదేశించారు. సలేశ్వరం జాతరకు భక్తులకు ఎక్కువగా వచ్చే అవకాశమున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేయాలని కలెక్టర్ సూచించారు. సలేశ్వరం జాతర సమయంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా అటవీ అధికారులు సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని, మూడు రోజుల పాటు జరుగునున్న జాతరలో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని డిటి డబ్ల్యూ ఓ అధికారులను ఆదేశించారు.గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సరైనా చర్యలు చేపట్టాలని, ఐ టి డి ఎ అధికారులను ఆదేశించారు. అచ్చంపేట ఆర్డీవో సలేశ్వరం జాతర నోడల్ అధికారిగా పని చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

నిరుపేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

నిరుపేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన మొదటి తెలంగాణ రాష్ట్రమని, పేదలు, ధనికుల అనే భేదం లేకుండా అందరూ ఒకే రకం సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని సాతాపూర్, గంట్రావుపల్లి గ్రామాలలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దండు నరసింహాలు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం సీఎం రిలీఫ్ అని చెప్పును అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట మాజీ సర్పం చూలు వి సత్యం , సర్పంచ్ పగడాల చిన్నయ్య , మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, సీనియర్ నాయ కులు గోపాల్ రావు, , సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వరరావు , ,మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మల్లయ్య , సీనియర్ నాయకులు, యువకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదింటి బిడ్డకు సన్న బియ్యం తినిపించాలని ఆలో చనతో ఈ ప్రతిష్టాత్మకమైన టువంటి నిర్ణయాన్ని తీసుకొని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్ట గ్రామంలో సోమవారంపెంట్లవెల్లి తహసిల్దార్ జయసింహ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తుందని ఒకదాని తర్వాత మరొకటి అంటూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర, నిరంజన్, డబ్బా గోవిందు, వెంకటేష్, కొట్టం కురుమయ్య, కావాలి బాలు, మాజీ సర్పంచ్ ఉషాన్, డీలర్ నరసింహ, ఎస్ కురుమయ్య, స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వంగూరు : ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్న బియ్యం పరులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయస్ రెడ్డి అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని రంగాపూర్ కోనాపూర్ మిట్ట సదగోడు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రత కార్డులు ఉన్న వారికి లబ్ది చేకూరాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు అని అన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినలేక పోతున్నామని అనడంతో అది గమనించి సీఎం రేవంత్ రెడ్డి పేదలకు లబ్ది చేకూరాలని ఉగాది పండుగ పురస్కరించుకొని సన్న బిరియాని అర్హులైన అందరికీ అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులు అంత్యోదయ కార్డులు వంటి అర్హులైన అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని సూచించారు. 60 రూపాయలు విలువగల కేజీ సన్నబియ్యాన్ని ఎవరు కూడా అమ్ముకోవద్దని మరి మరి తెలియజేశారు. రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ కల్పిస్తుందన్నారు. రేపటినుండి డీలర్ల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందజేస్తామని తెలిపారు. ఇచ్చిన హామీలను విడుదలవారీగా కూడా అమలు చేయడం జరుగుతుందని అది ప్రజలు గమనిం చాలన్నారు.కార్యక్రమంలో కల్వకుర్తి మార్కె ట్ వైస్ చైర్మన్ పండితు రావు అచ్చంపేట కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు క్యామ మల్లయ్య ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాజీ సర్పంచ్ శంకర్ యాదవ్ క్యామ పరశురాములు విష్ణువర్ధన్‌రెడ్డి మనోహర్ ,భాస్కర్‌రెడ్డి రాజు తహ సిల్దార్ మురళీమోహన్ ఆర్ఐ వసీమ్ డీలర్ల సం ఘం అధ్యక్షులు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌డెస్క్ : బిజినేపల్లి మండలంలోని కారుకొండ గ్రామంలో ఎమ్మెల్యే నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కారుకొండ గ్రామంలో రేషన్ సన్న బియ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బాల్‌రాజు మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం ఇవ్వడం వల్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా రేషన్‌బియ్యం పక్కదారి పట్టకుండా పేద ప్రజలకు అందరికీ చేకూరుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ కారుకొండ గ్రామ మాజీ సర్పంచ్ బాలరాజు, కళ్ళు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రావు, డీలర్ వెంకట్రావు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

ప్రజలే న్యాయ నిర్ణేతలు

- కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, పోల్యూషన్ బోర్డు చైర్మెన్ మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీసింగ్ ఠాగూర్



గతంలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారు. కేంద్రంలో 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ 9 ఏళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ బీసీ కులగణన రిజర్వేషన్ల పెంపుపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కులగణన చేసి శాసన సభలో బిల్లుకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ రావు వంటి పెద్దమనిషి బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్‌ది దొంగనాటకం అంటూ విమర్శలు చేయడం అయన స్థాయికి తగిన పనికాదు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులు కండ్లు, చెవులు ఉన్న ప్రతి వ్యక్తికి కినిస్తాయి వినిపిస్తాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధి, పోల్యూషన్ బోర్డు చైర్మెన్, మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ ఠాకూర్ అన్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : మీరు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు కదా ? ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్‌పై విమర్శలను చేయడం పట్ల మీ అభిప్రాయం ఏమిటీ ?

బాలాజీసింగ్ : గతంలో 9 ఏళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు బీసీల రిజర్వేషన్లపై మాట్లాడలేదు.బీసీల జనాభాకు తగినంత రిజర్వేషన్ పెంచకపోగా ఇంకా తగ్గించిందంటే బీసీలపై వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో మనకు తెలుస్తోంది. మాజీ మంత్రి హరీష్‌రావు బీసీల రిజర్వేషన్‌లపై మాట్లాడిన తీరు అభ్యంతరకరం. హరీష్‌రావు వంటి పెద్దమనిషి ఆలా మాట్లాడాడంటే అవగహన రాయిత్య మనుకోవాలా లేక ఆమాటల్లో ఏమైనా కుట్ర దాగి ఉందో అర్థం కావడం లేదు. ఇప్పుడు బీసీల మీద బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తు న్నారు. వారి కాళ్ల కింద చాప కదులుతుందనే అవాక్కులు చవాకులు మాట్లాడుతున్నారు. ఆయన పరిణితి లేకుండా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్, బీజేపీ కలువ బోతున్నాయని అంటున్నాడు. ఈ రాష్ట్ర ప్రజలకు అన్నీ తెలుసు. కాని మాజీ మంత్రి హరీష్‌రావుకు తెలియకపోవడం విచిత్రంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 5వేల ఉద్యోగాలే ఇచ్చారని కువిమర్శలు చేస్తున్నారు. 15 నెలల కాలంలో 61 వేల ఉద్యోగాలు ఇచ్చాము మీరు 9 ఏళ్లకాలంలో ఒక డిఎస్సీ కూడా వేయలేని దుస్థితిలో పాలన చేశారు.

నవతెలంగాణ : రాజీవ్ యువ వికాసం పథకంపై విమర్శలు వస్తున్నాయి కదా ?

బాలాజీసింగ్ : గత పాలకులు దళిత బందు పథకాన్ని దుర్వినియోగం చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టించారు. ఎంఆర్ఓ, గజిటెడ్ ఉద్యోగులకు సైతం రూ. 10 లక్షలు కట్టబెట్టారు. అయినా ఆ పథకం పూర్తి స్థాయిలో అములు చేయలేక పోయిఖూరు. మేము రాజీవ్ యువ వికాసం పథకం కోసం రూ. 6 వేల కోట్లు కెటాయించాం.

నవతెంగాణ : ప్రజా పాలనపై విమర్శలు వస్తున్నాయి మీరు ఏమంటారు ?

బాలాజీసింగ్ : మాది నూటికి నూరు శాతం పారదర్శక పాలన. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు , కార్మికులు ఆందోళన చేసే ధర్నా చౌక్‌ను ఎత్తేసిన మీకు ప్రజాపాలన గురించి మాట్లాడే అర్హత లేదు. తెలంగాణ ఉద్యమాలకు కేంద్రబిందువుగా ఉన్న ప్రొఫెసర్ కొదండరాంను అరెస్టు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టులు, అప్రజాస్వామిక చర్యలు ఆగిపోయాయి.

నవతెలంగాణ : సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి కదా మీరేమంటారు ?

బాలాజీసింగ్ : ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీదే అగ్రస్థానం. సారే చిర ఇవ్వలేదు అంటూ బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నారు. గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రూ. 500లకే గ్యాస్ ఇస్తున్నాం. తెల్ల కార్డు ఉన్న కుటుంభంలో ప్రతి ఒకరికీ ఆరు కిలోల సన్న బియ్యం అందజేస్తున్నాం.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు సైతం ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నాం. కలెక్టర్ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో మహిళా క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నాం. ఇది అభివృద్ధి కాదంటారా.. మీరిచ్చే సారే సీరకు మించి ఆదాయం మహిళలకు చూయి ంచాం. మీరు పనులు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వలేదు .ప్రస్తుతం వారు దయనీయ స్థితిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసమే సింగా పూర్ నుంచి ఇండియాకు వచ్చిన నేను మొదటి రెండు పర్యాయాలు బీఆర్ఎస్‌ను నమ్మాను తర్వాల తెలిసింది. ఇది అప్రజాస్వామిక పార్టీ అని ఇందులో మనలాంటి వారు ఇమడలేరని, అందుకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరాను.

తక్షణమే రుణమాఫీ చేయాలని రైతుల ధర్నా



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలోని సొసైటీలో దాదాపు 499 మంది రైతులకు మూడు కోట్ల 26 లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని రైతుల బిఆర్ఎస్ శ్రేణుల తో కలిసి తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం తమ సమస్యలను వినతిపత్రం రూపంలో తహసిల్దార్ జయ సింహకు అందజేశారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు, మాజీ జెడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన 16 నెలల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలగబెట్టింది ఏమీ లేదని రెండు లక్షల రుణమాఫీని చేశామని చెప్పుకోవడం తప్ప ఏ ఒక్క రైతుకు పూర్తిస్థాయిలో అది అమలు కాలేదని పెంట్లవెల్లి సొసైటీలోనే దాదాపుగా మూడు కోట్ల 26 లక్షల రూపాయలు రుణమాఫీ కాకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. తమ సమస్యను కలెక్టర్ దృష్టిక కూడా తీసుకెళ్తామని ఎన్నిసార్లు ధర్నాలు నిర్వహించిన వినతి పత్రాలు అందజేస్తున్న తమకు న్యాయం జరగడం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పోతుల వెంకటేశు లు, రాజేష్, రామచందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఎదుగుదల పరీక్ష విజయవంతం



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారుల కంటి, మానసిక ఎదుగుదల పరీక్షలు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పరీక్షలు విజయవంతం అయ్యిందని జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి అన్నారు.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా తాడూరు మండలంలోని యాదిరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్య లక్ష్మి చిన్నారుల కంటి, మానసిక ఎదుగుదల పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎం. హెచ్. ఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల కంటి మరియు మానసిక ఎదుగుదల పరీక్షలు తల్లిదండ్రుల మరియు అంగన్వాడి టీచర్ యొక్క భాగస్వామ్యంతో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అనారోగ్య సమస్యలను మొదటి దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం వల్ల ఫలితాలు చాలా బాగా ఉంటాయని తెలియజేశారు. ఈ పరీక్షా శిబిరాలు ఆర్.బి.ఎస్.కె సంచార ఆరోగ్య బృందాలు నేత్ర అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారు. బొమ్మలతో కూడిన చార్టులను చిన్నారులకు చూపిస్తూ, ఏమైనా దృష్టిలోపాలు ఉన్నాయా పరీక్షిస్తారు. ఇంకా కంటిలో విటమిన్ బిఏ లోపాల వలన కలిగే మచ్చలు (బిటాటు స్పాట్స్) మెల్లకన్ను, శుక్లాలు, కనుచూపు స్థిరంగా నిలపకపోవడం, కంటి పొడిబారిపోవడం, ఏమైనా తేమశాతం తగ్గిందా ఇలాంటి కంటి సమస్యలను నేత్రా ధికారులు పరీక్షించి గుర్తించనున్నారు. చిన్నారులకు కంటి సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని స్పెషలిస్ట్ వైద్యునిపుణలచే మళ్లీ పరీక్షించి తగిన చికిత్స, దృష్టిలోపాలు ఉన్నవారికి కంటి అద్దాలను ఉచితంగా అందించనున్నారు. ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు చిన్నారుల మానసిక ఎదుగుదలలో లోపాలను చిన్నారులు సరిగా మాట్లాడ ఎతున్నారా, ప్రవర్తనలో ఏమైనా అసహజ మార్పులు, వయసుకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు, మానసిక ఎదుగుదల మైలురాలను పరీక్షించు నున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి కుమార్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ సురేష్, డాక్టర్ స్రవంతి, నేత్రాధికారి కొట్ర బాలాజీ, ఎంపీహెచ్ఈఓ విజయ్ కుమార్, పర్యవేక్షణ సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్ భారతి, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పల్లె దావఖానాను ప్రారంభించాలి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్
- రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ - తెలకపల్లి

నిర్మాణం పూర్తయిన పల్లె దవాఖానాను వెంటనే ప్రారంభించాలని నాగర్ కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలో పల్లె దావకాన పూర్తయి రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటికీ ప్రారంభించకపోవడం దారుణమని కారువంగ గ్రామంలోపల్లె దావకానను ప్రారంభించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతోప్రభుత్వం గ్రామ దావకానలు ఏర్పాటు చేసిందని పల్లె దావఖానల కోసం12 లక్షల రూపాయల అంచనాతో నిర్మాణాలు చేపట్టిందని నిర్మాణాలు చేపట్టే పనులు పూర్తయిన భవనాలు ప్రారంభించక పోవడంతో చెదలు పట్టే దుస్థితికి వచ్చిందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతోదావకానలు ప్రారంభించకపోవడం వలన పేద ప్రజలువైద్యం కోసం ఆర్.ఎం.పి వైద్యుల దగ్గరికి వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారనిఅదే దావకానను ప్రారంభిస్తే పేద ప్రజలందరూ వైద్యం చేయించుకోవడానికి అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎమ్మెల్యే గారుజోక్యం చేసుకొనిఅధికారులతో మాట్లాడి దావకానను ప్రారంభిస్తేకార్వన్గా చుట్టుపక్కల గ్రామ ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, నాయకులు కోడెల భగవంతు, మల్లేష్, కృష్ణయ్య, చిన్న వెంకటయ్య కాశన్న, మహిళలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ
4
నారాయణపేట
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

హత్య కేసులో ..

నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

- రూ. 5 వేల జరిమానా
- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష , రూ. 5 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మని కొండ వెంకటమ్మ భర్త గోవింద్, నా భర్త గోవిందు మొదటి భార్య కు ఇద్దరు ఆడపిల్లలు పుట్టక ఆమె చనిపోయి నందున నన్ను రెండో వివాహం చేసుకున్నాడు. పెద్ద పాప వివాహం అయిపోయింది. చిన్న కూతురు మని గొల్ల కృష్ణవేణి తండ్రి గోవింద్, వయస్సు 24 సంవత్సరాలు చూపు సరిగ్గా లేదు, కాలు అంగవైకల్యం ఉన్నందున ఆమె వివాహం కాలేదు. గత 12 ఏళ్లుగా నేను నా భర్త హైదరాబాదులో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాం. కొడుకుతో ఉంటున్న నా కూతురు 13 ఫిబ్రవరి 2022 న మేము రోజు మాదిరిగా పనికి వెళ్లిన తర్వాత అక్కడే పని చేస్తున్న జోగు వెంకట్రాములు తన కూతురుకి మాయ మాటలు చెప్పి తీసుకువెళ్లాడని తెలిసి, వెంటనే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో 15 ఫిబ్రవరి 2022 న ఫిర్యాదు ఇవ్వగా 18 ఫిబ్రవరి 2025 నాడు సాయంత్రం అందాజా 4 గంటల సమయంలో మా బంధువు గొల్ల రాజు ఫోన్ చేసి మీ కూతురు కాలిన గాయాలతో మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నదని చెప్పాగా మేము వెంటనే హైదరాబాద్ నుంచి బయలుదేరాం. తమ కూతుర్ని మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వైద్యులు పంపగా మేము ఆస్పత్రికి వచ్చి మా కూతురికి ఏమైంది అని అడగగా ఆమె నన్ను వింజమూర్‌కు చెందిన జోగు వెంకట్రాములు మద్దూర్ గురుకుల హాస్టల్ శివారులోని చెట్ల పొదల్లో తీసుకెళ్లి బలవంతం చేయడానికి ప్రయత్నించగా నేను నిరాకరించడంతో నా పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడని తెలపగా 19 ఫిబ్రవరి 2022 నాడు చనిపోయింది. తమ కూతురు చనిపోవడానికి కారణమైన వెంకట్రాములు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి మద్దూర్ ఎస్ఐ ఎం.నరేష్ కేసు నమోదు చేసి, అప్పటి కోస్గి సీఐ జనార్ధన్ కేసు విచారణ చేసి కోర్టులో ఛార్జ్ సీటు నమోదు చేశారు. డీఎస్పీ ఎన్.లింగయ్య సూచనల మేరకు.. ప్రస్తుత కోస్గి సీఐ సైదులు, ఎస్ఐ విజయ్ కుమార్‌ల ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సీడీఓ లు విజయ్ కుమార్, నరసింహులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తుని పై నేరం రుజువైనందున సోమవారం తేదీ: 7 ఏప్రిల్ 2025న నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎండీ రఫీ నేరస్తునికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు నారాయణపేట ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్, పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేపడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఊట్కూర్ మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అమ్ములు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రేషన్ షాపులలో ఇస్తున్న సన్నబియ్యంతో పేదింట్లో సంతోషం వ్యక్తం అవుతుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అని అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల కడుపు నింపాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని చెప్పి సంక్షేమ పథకాలు దశలవారీగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మక నిర్ణయమని, దీంతో ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ రెడ్డి , పగిడి మారి అలీ , ప్రశాంత్, మహమ్మద్ హుస్సేన్, ఎస్ ఎం షకీల్ , బందే నవాజ్, రేషన్ షాప్ డీలర్ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో రోడ్డు పనులు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

చేయి చేయి కలిపి పాడైపోయిన రోడ్డును మంచి చేసుకోవాలని ఆలోచనతో రైతన్నలు కలిసి డబ్బులు పోగుచేసుకొని రోడ్డు బాగు చేసుకుంటున్న వైనం మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. పెద్దపొర్ల నుంచి ఊట్కూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పాడైపోవడంతో రోడ్డు బాగు చేయాలని విషయంపై గతంలో ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకుని వెళ్లారు. మరోపక్క గ్రామస్తులైన కొల్లూర్ శంకర్ కొల్లూర్ భీమేష్ కొల్లూర్ నాగేష్ కొల్లూర్ జయప్ప కొల్లూర్ శివ ఆధ్వర్యంలో గ్రామ రైతులు కలిసి తమ గ్రామం నుంచి ఊట్కూర్ కు వెళ్లే రోడ్డును ఎలాగైనా బాగు చేసుకోవాలని ఆలో చనతో రైతులందరూ చర్చించి దాదాపు 40 మంది రైతులు ఒక్కొక్క ఎకరాకు రూ.2000 రూపాయలు జమ చేసుకొని రైతులు రోడ్డు ఎక్కువ పాడైపోయిన ప్రదేశంలో మరమ్మతులు పనులు చేస్తున్నారు. తమ గ్రామా రోడ్డు తాము బాగు చేసుకోవాలని ఆలో చనలతో తామంతా తమ దగ్గర ఉన్న డబ్బును పోగు చేసుకొని రోడ్డు వేసుకుంటున్నామని గ్రామ రైతులు పేర్కొంటున్నారు. డబ్బులు పోతే పోయాయి..రోడ్డు బాగా అయితే చాలు అని ఆలోచనతో రోడ్డు పనులు చేయించడం జరుగుతుందని, త్వరలో రోడ్డు మర మ్మతుల పనులు పూర్తవు తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. తాము నిత్యం పొలాలు పనుల నిమిత్తం రోడ్డు పై నుంచి వెళ్లాలంటే కాలినడక నడవలేని పరిస్థితి తో కష్టాలు పడుతూ వెళ్లే పరిస్థితి దాపురించేదని, వర్షాకాలంలో అయితే మరింత ఇబ్బంది కరంగా ఉండేదని, మరో పక్క ఉట్కూరు గ్రామానికి వెళ్లడానికి ఎడవెల్లి చిన్న పొర్ల పెద్దపొర్ల గ్రామ ప్రజలకు వెళ్లడానికి దాదాపు నాలుగు కిలో మీటర్లు దూ రం తగ్గుతుందని ఆలోచనతో ఎలాగైనా రోడ్డును బాగు చేసుకోవాలని సంకల్పంతో రైతుల అందరి ఆలోచనతో తామంతా ఏకమై సొంత డబ్బులతో రోడ్డును బాగు చేసుకుం టున్నామని, దాదాపు రెండు కిలోమీటర్ల వరకు రోడ్డును బాగు చేసుకోవాలని ఆలోచనతో పనులు చేపడుతున్నామని పేర్కొంటున్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని గొరిట సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ గోరిట విద్యుత్ ఉపకేంద్రంలో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చుతున్నందున గొరిట, చేగుంట , భాజపూర్ గ్రామాలకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4: 00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దళితబిడ్డ హరితకు ఘన సన్మానం



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ కూతురు జక్కుల హరిత ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్ లు సోమవారం ఇంటికి వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టిన మహిళ కష్టపడి చదివి ఎంబీబీఎస్‌లో సీటు సాధించి ఎంబీబీఎస్ పూర్తి చేసి తల్లిదండ్రుల, గ్రామ మం డలానికి పేరు ప్రతిష్టలు తెచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిల్లిగుండ్ల నాగరాజు, మాజీ ఎంపీటీసీ బెటరి రేణుక నాగరాజు, మోహన్ రెడ్డి, మాజీ టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సోమిశెట్టి రాజశేఖర్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కోడ్‌లను రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి, భూపాల్



నవతెలంగాణ - నారాయణపేట

భారతదేశంలో ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి, భూపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అభినందన్ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన సిఐటియు విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం, సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర హక్కులతో కూడుకున్న అనేక చట్టాలన్ని లేబర్ కోడ్లతో ఆవిరి అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడా పెట్టుబడి దారులకు, యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లు వెనక్కి తీసుకునే దాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఈ విషయం పోర్బ్స్, హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవు తుందని తెలిపారు. దేశ



సంపదనంత బడా బాబులకు బడా పారిశ్రామిక వేత్తలకు అప్ప చెప్పేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించే జనం పెరుగు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 11 జాతీయ కార్మిక సంఘాలు మే 20 న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపు నిచ్చాయని , ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందు కున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. వెంకట్రామ రెడ్డి అధ్యక్షత వహించగా, సిఐటియు జిల్లా కార్యదర్శి బల్‌రామ్, జిల్లా ఉపాధ్యక్షులు జోషి, గోవిందరాజు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత కాశీనాథ్, జిల్లా నాయకులు భీమ్సప్ప, డి. కృష్ణయ్య, మహిళా సంఘాల వివోఏ ల జిల్లా అధ్యక్షులు భీమేష్ ,జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, నాయకులు పుష్ప , ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల మణి,మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయంతి, నాయకులు తిరుపతమ్మ, మణిమాల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలప్ప మున్సిపల్ యూనియన్ నాయకులు సాయిలు, వివిధ సంఘాల నాయకులు వందమంది పాల్గొన్నారు.

ఇతర రాష్ట్రాలకు చేపల ఎగుమతి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - నారాయణపేట

రాబోవు రోజుల్లో ఇతర రాష్ట్రాలకు చేపల ఎగుమతి చేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మత్స్య సహకార సంఘం మొదటి సర్వసభ్య సమావేశం జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, మెట్టు సాయి కుమార్, రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్తల్ శాసనసభ్యులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు జీవో 69 ద్వారా నాలుగు మినీ రిజర్వాయర్లు ఏర్పాటు కాబో తున్నాయని, తద్వారా మత్స్య సంపద పెరగడం జరుగుతుందని అన్నారు. ఈ నారాయణపేట జిల్లా నుంచి రాబోయే రోజుల్లో చేపల ఎగుమతి ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేసే విధంగా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం చేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



మత్స్య సహకార సంఘాన్ని బలోపేతం చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మత్స్య సహకార సంఘం అభివృద్ధికి ఎల్లవేళల అండగా ఉంటానని తెలిపారు. ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు త్వరలో మత్స్య మహిళా సంఘాలకు ఫిష్ క్యాంటీన్లు, ఫిష్ మార్కెటింగ్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. డీసీసీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా మత్స్య సహకార సంఘం చేసే తీర్మానాలు సముచితంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం సభ్యులు, డైరెక్టర్లు, ఉపాధ్యక్షులు నరసింహ నాయుడు, దామరగిద్ద పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, మద్దూర్ పిఏసిఎస్ చైర్మన్ నరసింహ, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, జిల్లా ఆర్టిఏ మెంబర్ కోషన్ రాజేష్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు పక్షపాతం వీడాలి

- మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తుమ్మల అల్లోజి



నవతెలంగాణ - బిజినేపల్లి

గత నెల మార్చ్ 29న ఊరుకొండపేట ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన మహిళ పై ఊరుకొండపేట గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడడం చాలా దురదృష్టకరమైన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, ఒక మహిళపై ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా జీవిత ఖైదు విధించాలని మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తుమ్మల అల్లోజి డిమాండ్ చేశారు. బాధితురాలికి వైద్య సదుపాయం కల్పించాలని, వారి ముగ్గురు పిల్లలను ప్రభుత్వమే ఉన్నత చదువులు వరకు చదివించాలన్నారు. గంజాయి, మద్యం ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత ఇలాంటి దారుణాలకు వడి కట్టడము చాలా దురదృష్టకరమైన విషయమని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణ మహిళలకు అన్యాయం జరుగుతే సత్వర న్యాయం దొరు కుతుందని, నిందితులను వెంటనే ఎన్కౌంటర్లు చేస్తున్నారన్నారు. మరి బడుగు బలహీనవర్గాల బిడ్డలు, బీసీ బిడ్డలు ప్రతినిత్యం ఎంతోమంది అన్యాయాల గురవుతుంటే ప్రభుత్వాం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. నిందితులను అరెస్టు చూపి జైల్లో పెట్టడంతో సరి పెట్టుకోవడం జరిగింది ఎందుకు బడుగు, బలహీన వర్గాలకు ఒక న్యాయం అగ్రవర్ణాలకు ఒక న్యాయం ఉంటుందన్నారు. ఇది వివక్షతకు దారి తీసే విధంగా ఈ ప్రభుత్వం నడు స్తుందని, బలహీన వర్గాల మహిళలపై జరుగుతున్న అత్యాచారులకు ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా అగ్రవర్ణాల మహిళపై జరిగిన అత్యాచారంకు ఆనాటి ప్రభుత్వం స్పందించి ఎన్కౌంటర్ చేయ డం జరిగిందని, నేడు బలహీన వర్గాల మహిళపై సామూహిక అత్యాచారం జరిగితే వాళ్లను అరెస్టు చేసి జీవుల్ల పెట్టడమే జరిగిందని పేర్కొన్నారు. ఉన్నత వర్గాలకు ఒక న్యాయం.. బలహీన వర్గాలకు ఒక న్యాయమా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు తుమ్మల అల్లోజీ , పేట శంకరయ్య , గూడకాశన్న , మస్కూరి బంగారయ్య, మన్యం కొండ మార్కండేయ, దస్తగిరి , శ్రీకాంత్ , మధు, రవి , మత్స్యకారుల సంఘం యువకులు పాల్గొన్నారు.

వీదికుక్కల దాడిలో 23 గొర్రె పిల్లల మృతి

- రూ.2 .50 లక్షల నష్టం



నవతెలంగాణ - తెలకపల్లి

వీదికుక్కల దాడిలో 23 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తుల అందించిన వివరాల ప్రకారం.. మండలంలోని జంగమోనిపల్లి గ్రామానికి చెందిన కొట్టె రామచంద్రయ్య గ్రామంలోని తన వ్యవసాయ పొలంలో సోమ వారం గొర్రెలను మేపేందుకు వ్యవసాయ పొలంలోని గొర్రె పిల్లను మందలో జాలి కంచెలో ఉంచి గొర్రెలను మేపడానికి వెళ్లగా వీధి కుక్కలు కంచెలో ఉన్న గొర్రె పిల్లల మీదికి దూకి 23 గొర్రెల పిల్లల పై దాడి చేయగా గొర్రె పిల్లలు మృతి చెందాయి. వాటి విలువ రెండు లక్షల 50వేల రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు.మృతి చెందిన గొర్రె పిల్లను చూసి బాధితుడు రామ చంద్రయ్య కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇల్లేమో లేదాయే..పరిహారం రాదాయే..!

- అద్దె ఇల్లే దిక్కు
- ఆందోళనలో బాధిత కుటుంబాలు
- పట్టించుకోని అధికారులు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

ప్రతి ఏడాది కురిసిన వర్షాల కారణంగా ఊట్కూర్ మండలంలో ఎంతోమంది ఇండ్లు పూర్తిగా కూలిపోయాయి. మరికొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. దీంతో పడిపోయిన ఇండ్లలో ఉండలేక వేరే ఇంట్లో అద్దెకు ఉండే పరిస్థితి దాపురించింది. మూడు సంవత్సరం సంవత్సరం క్రితం ఇల్లు కూలిపోయిన ఇంట్లో బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని బాదిత కుటుంబాలు ప్రభుత్వానికి వేడుకుంటున్నాయి. గతంలో అకాల వర్షం వడగండ్ల వర్షాలతో కూలిపోయిన ఇండ్ల బాధితులకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వేడుకుంటున్నారు. ఇల్లు కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని వాపోతున్నారు. గత సంవత్సరం వర్షానికి కూలిపోయిన ఇండ్లకు కొంతమందికి ప్రభుత్వం ఆర్థికసాయం చేసింది. రెండోసారి దరఖాస్తు చేసుకున్న వారికి ఆర్థిక సహాయం అందలేదని ఇల్లు కూలిపోయిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మండలంలోని 23 గ్రామ పంచాయతీలలోని గ్రామాలలో గతంలో కురిసిన వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు పూర్తిస్థాయిలో నష్టపరహారం ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని బాధిత కుటుంబాల సభ్యులు కోరుతున్నారు. మండలంలో కొన్ని మట్టి ఇల్లు



నీలమట్టమైనట్లు తెలుస్తోంది. రెండు మూడు సంవత్సరాల కిందట మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఆడేం కాజీమ్ హుస్సేన్. పైత్కర్ చాంద్. పైత్కర్ పీరు తోపాటు దాదాపు గ్రామంలో కొన్ని ఇండ్లు కూలిపోయాయి. గత సంవత్సరం సఖియా బేగం ఇండ్లు గోడ కూలిపోయింది. రాబోయే వర్షాకాలంలో పూర్తిగా ఇల్లు కూలిపోయే పరిస్థితి దాపురించిందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. గ్రామంలో మట్టి ఇండ్లు కూలిపోయి. వేరే ఇంట్లో నివాసాలు ఉంటున్న సంఘటనలు మండల వ్యాప్తంగా కనిపిస్తున్నాయి. మరికొందరు పడిపోయిన ఇంట్లోనే సదుకొని ఉండే పరిస్థితి లేకపోలేదు. వర్షం కారణంగా పడిపోయిన ఇండ్ల బాధితుల వివరాలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు గామపంచాయతీ సిబ్బంది తెలిపారు. బాధితులు ప్రభుత్వం నుంచి ఎంతో కొంత సహాయం వస్తుందని వచ్చిన సహాయంతో తాత్కాలిక నివాస ఏర్పాట్లు చేసుకోవచ్చని ఎదురుచూసి నేటికీ రాకపోవడంతో అద్దె ఇంట్లో కొనసాగే పరిస్థితి ఏర్పడిందని పైత్కర్ షబానా బేగం పేర్కొన్నారు. రెండు సంవత్సరాల నుంచి కురిసిన వర్షాలకు కొద్దికొద్దిగా ఇల్లు పూర్తిగా పడిపోవడంతో చిన్నాయన(చిన్నప్ప) ఇంట్లో నివాసం ఉండే పరిస్థితి ఏర్పడిందని సబియా బేగం తెలిపారు. గత వర్షానికి మట్టి కూడా పూర్తిగా కూలిపోయిందని ప్రస్తుతం రాబోయే వర్షాకాలంలో మరింత ఇల్లు కూలిపోయే పరిస్థితి లేకపోలేదని బాధగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అకాల వర్షం కారణంగా కుటుంబాలు నిరాశ్రయులుగా మారుతున్నాయి.



నిరాశ్రయులుగా..

గత సంవత్సరం కురిసిన వర్షాలకు మండలంలో ఇల్లు కూలిపోయిన బాధితుల వివరాలను రెవెన్యూ శాఖ వారు ప్రాథమిక సర్వే నిర్వహించి సర్వేలో మొత్తం. ఇండ్లు కూలిపోయిన వివరాలను సేకరించారు. గత సంవత్సరం మండలం వ్యాప్తంగా దాదాపు. మొదటి విడతలో 36.ఇల్లు కూలిపోయినట్లు సమాచారం. ఒక్కొక్కరికీ రూ 16.500 బాధితుల అకౌంట్లో గతంలో జమ అయినట్లు తెలుస్తోంది. వర్షానికి మరిన్ని ఇల్లు కూలిపోయిన వారు లేకపోలేదు. గత రెండు, మూడు సంవత్సరాల క్రితం కూలిపోయిన ఇండ్లకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందలేదని విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని, అకాల వర్షం వల్ల నిరశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వర్షానికి కూలిపోయిన ఇండ్ల బాదత కుటుంబాల సభ్యులు కోరుతున్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | ఏప్రిల్ 08, 2025 | www.navatelangana.com

సీసీరోడ్ల నిర్మాణంలో..
నాణ్యత లోపించిందని కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మాచర్ల, ఇందువాసి ,మల్లంపల్లి , రాయపురం , అంతంపల్లి , చాగదోన , బోయిలగుడం , ముచ్చోనిపల్లి, గొర్లఖాన్‌దొడ్డి గ్రామాలలో 2024-25 సంవత్సరంలో ఎన్‌ఆర్ ఈజీఎస్ కింద సీసీరోడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించకుండా అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు. తక్కువ సిమెంట్‌తో డస్ట్‌తో ఎక్కువ పర్సంటేజ్ 12 ఎం ఎం మెటల్ కలిపి వేశారని తెలిపారు. సీసీరోడ్ల నిర్మాణంలో ఆయా గ్రామాల కూలీలతో కాకుండా యంత్రాల సహాయంతో రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. సంబంధిత ఇంజనీర్ అధికారులకు దృష్టికి తీసుకొచ్చినప్పటికీ లెక్కచేయకుండా కాంట్రాక్టర్‌తో అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఈ విషయమై విజిలెన్స్ ద్వారా విచారణ చేయించి రోడ్ల నాణ్యత ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతంపల్లి ఆంజనేయులు, వీరేష్, మల్దకల్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ వసతి గృహాలను మంజూరు చేయాలి

- బీఆర్ఎస్‌వీ నాయకులు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

అయిజ మండల కేంద్రంలో బాలబాలికలకు వసతి గృహాలు మంజూరు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కురువ పల్లయ్య మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గంలో మండలం చాలా పెద్ద మండలం, ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు వెయ్యికీ పైగా పాస్ అవుతున్నారని పేర్కొన్నారు.ఆర్థిక పరిస్థితుల ప్రభావంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువులను ఆపేసే పరిస్థితి నెలకొందని అన్నారు. కాలేజీ విద్యార్థులకు వసతి గృహలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. కాలేజీ విద్యార్థులకు వసతిగృహాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు విన్నవించినా మంజూరు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపక పోవడం అంటేనే విద్యను నిర్లక్ష్యం చేయడమేనని, తక్షణమే ఈ విద్యా సంవత్సరానికి కళాశాల వసతి గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశ్వమారెప్ప, కొండపల్లి కృష్ణ, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భవిష్య భారత్ ఎల్‌టీఐ మిలిట ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోగులకు పాలు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించారు అనంతరం డీపీఎం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం, 2025, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్ " ఆరోగ్యకరమైన ఆరంభాలు, ఆశాజనక భవిష్యత్‌లు. " ఈ థీమ్ తల్లులు నవజాత శిశువుల ఆరోగ్యం మనుగడను పెంపొందించడంపై దృష్టి సారిస్తుందన్నారు. మాతా శిశు మరణాలపై అవహగాహన కల్పించారు. 1950లో ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్వో స్థాపించిన ఈ ఆచారం, ఏటా ముఖ్యమైన ఆరోగ్య లక్ష్యాలపై దృష్టి పెట్టడానికి జాతీయ అధికారులు, సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇతర సంబంధిత సంస్థల ప్రాయోజకత్వంలో జరుపుకునే ప్రపంచ ఆరోగ్య అవగాహన దినం.1948లో డబ్ల్యూహెచ్ఓ మొదటి ప్రపంచ ఆరోగ్య సభను నిర్వహించిందని పేర్కొన్నారు. 1950 నుంచి ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7 ను జరుపుకోవాలని అసెంబ్లీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వైద్య సిబ్బంది సోమశేఖర్, విజయలక్ష్మి , ప్రోగ్రామ్ సపోర్ట్ ఆఫీసర్ ముని, హాలింపాష తదితరులు పాల్గొన్నారు.

'పోషణ్ పక్వాడ'



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని సీడీపీఓ హేమలత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ మల్దకల్ ప్రాజెక్ట్ పరిధిలో ని అయిజ, గట్టు, మల్దకల్, మండలాలలో మంగళవారం నుంచి ఈ నెల 22వరకు ""పోషణ పక్షోత్సవాలు""15 రోజుల పాటు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో షెడ్యూల్‌ని అనుసరించి నిర్వహించాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ప్రతి గ్రామంలో పై కార్యక్రమాలు నిర్వహించి డాష్ బోర్డులో సంబంధిత ఫోటో లను అప్లోడ్ చేయాలన్నారు. మల్దకల్ మూడవ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన గర్భిణుల సమావేశంలో సీడీపీఓ పాల్గొని గర్భిణులకు పలు సూచనలు చేశారు.విధిగా "పోషణ పక్షం" కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరాణి ,అంగన్వాడీ టీచర్స్ సురేఖ, లక్ష్మీ రంగమ్మ మహేశ్వరమ్మ,నవీన, పుష్ప, సునీత, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.



తక్షణమే రుణమాఫీ చేయాలి



నవ తెలంగాణ - పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని సొసైటీలో దాదాపు 499 మంది రైతులకు మూడు కోట్ల 26 లక్షల రుణమాఫీ కాలేదని రైతుల బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ జయసింహకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు, మాజీ జెడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ గడిచిన 16 నెలల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలగబెట్టింది ఏమీ లేదని రెండు లక్షల రుణమాఫీని చేశామని చెప్పుకోవడం తప్పా ఏ ఒక్క రైతుకు పూర్తిస్థాయిలో అది అమలు కాలేదని, పెంట్లవెల్లి సొసైటీలోనే దాదాపుగా మూడు కోట్ల 26 లక్షల రూపాయలు రుణమాఫీ కాకపోవడం సిగ్గుచేటని అన్నారు. తమ సమస్యను కలెక్టర్ దృష్టిక తీసుకెళ్తామని ఎన్నిసార్లు ధర్నాలు నిర్వహించిన వినతి పత్రాలు అందజేస్తున్న తమకు న్యాయం జరగడం లేదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పోతుల వెంకటేశులు, రాజేష్, రామచందర్ రైతులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు ..!

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని
- ప్రయాణికులు, వాహనదారుల వేడుకోలు



నవతెలంగాణ - రాజోలి

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామం నుంచి చిన్న ధన్వాడ మాన్‌దొడ్డి , నసనూరు, పచ్చర్ల గ్రామాల మీదుగా వెంకటాపురం స్టేజికి వెళ్లే రహదారి క్షేత్రస్థాయిలో గుంతలమయంగా మారింది. గత 8 నెలల కిందట రోడ్డును తొలగించారు. వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది.గత రెండేళ్లుగా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మినహాయించి అభివృద్ధి పనులకు బడ్జెట్ ని విడుదల చేయకపోవడంతో కొత్త రోడ్లు నిర్మాణం మాట అటుంచిన రోడ్లు మరమ్మతులకు సైతం నోచు కోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వర్షాకాలంలో ధ్వంసమైన రోడ్లకు సంబంధించి తాత్కాలిక శాశ్వత మరమ్మతుల పేరుతో తొలి విడత ప్రతిపాదనలు స్వీకరించి ఆ తర్వాత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రోడ్లకు రిపేర్లు చేయించింది. ఆ పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు.ప్రస్తుతం అధ్వానంగా మారిన రోడ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి పలు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు చర్యలు చేపట్టి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

అధ్వానంగా రోడ్లు..



రాజోలి మండలంలోని గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారాయి. మండలంలోని పెద్దధన్వాడ, గ్రామంలో ఆన్‌లైన్ ఇసుక రీచ్‌లు ఉండడంతో నిరంతరం ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు ప్రయాణించడంతో రోడ్లు అధ్వానంగా మారింది. ఇసుక రీచ్‌లో నుంచి వచ్చే ఆదాయంతో ప్రభుత్వం ఇసుక రీచ్‌లు ఉన్న ప్రాంతాలలో రోడ్లను మరమ్మతులు చేయించాలి.

- హసన్ , మాన్‌దొడ్డి

ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి..



కొచ్చర్ల నుంచి తనగల, వెంకటాపురం స్టేజివరకు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసమైంది. కంకర తేలింది. గుంతల కారణంగా వాహనాలు త్వరగా పాడవుతున్నాయి. రాత్రి సమయాలలో గుంతలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్త రోడ్డు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- రవి గౌడ్, తనగల

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా..



అల్లంపూర్ నియోజకవర్గంలోనిమండలాల్లో, గ్రామాలలోని రోడ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదు . ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేవరకు ఆగాల్సిందే. నిధులు మంజూరైన వెంటనే అల్లంపూర్ ప్రజలకు అద్భుతమైన రోడ్లను వేయించే విధంగా కృషి చేస్తా.

- విజయుడు, ఎమ్మెల్యే. అల్లంపూర్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత



నవ తెలంగాణ - గట్టు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత అన్నారు. సోమవారం కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన హరిజన ముద్దమ్మ తిప్పన్న ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన అన్నంను జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం అందించడంతో సరైన తిండి తినక పోతుంటిమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు.. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో కడుపునిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడి ఇంట్లో సన్నబియ్యంతో అన్నం రుచి చూడడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతపాలెం ఆనంద్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, గుంతబాయి శ్రీను, తిరుపతి, సూరి, సురప్ప, రామకృష్ణ, నందిన్నె ఆంజనేయులు, పటేల్ శ్రీనివాసులు, వెంకటేష్ నాయుడు, యర్సన్ దొడ్డి గోవింద్, రాఘవేంద్ర, నరేష్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పద్మరెడ్డి, రంగస్వామి, రాజారెడ్డి, రహీం, జంగిలప్ప, సిద్ధన్ గౌడ్, మహదేవ్, రామన్ గౌడ్, మహేష్, తాయన్న, డీక, సాయన్న, నర్సింహులు తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఎద్దులగూడెం గ్రామంలో సోమవారం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం నేతృత్వంలో దేశంలో ఎక్కడలేని విధంగా చారిత్రాత్మకమైన విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేసి బియ్యంగా తయారు చేసి రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపులో ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మండల ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ పద్మా రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ - మల్దకల్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో వైద్యం ఖర్చుల నిమిత్తం పేదలు సీఎం సహాయ నిధికి దరఖాస్తులు చేసుకున్న గద్వాల పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందిలో గద్వాల పట్టణానికి చెందిన ఇద్దరూ లబ్ధిదారులకు రూ.1,88,000లు, గద్వాల మండలానికి చెందిన ఇరవై ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ. 11,15,400లు, మొత్తం రూ.13,03,400ల విలువ గల చెక్కులను మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బీ.ఎస్.కేశవ్‌లు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. సకాలంలో ప్రభుత్వం చెక్కులు అందజేస్తుడడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఇన్‌చార్జీ సరితమ్మ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు, వైద్య ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైనా చెక్కులను అందించడం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ వారికే ప్రభుత్వ పథకాలు అందేవని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందు తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, డీటీడీసీ నర్సింహులు, జమ్మిచేడు ఆనంద్, నాగరాజు, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, పాత పాలెం ఆనంద్ గౌడ్, మాల శ్రీనివాసులు, పులిపాటి వెంకటేష్, రాజారెడ్డి, కృష్ణయ్య గౌడ్, అనంతపురం రాములు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, కృష్ణమూర్తి, రవీందర్ రెడ్డి, జలీల్, ఆంజనేయులు, ఇమ్మనేయిల్, రహీం, దడవాయి నర్సింహులు, మండల అధ్యక్షులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యాకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల జిల్లా నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చుటకు గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుంచి దరఖాస్తుల స్వీకరణ తేదీని ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.పీ. రమేష్‌బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్, ప్లేస్మెంట్ ప్రోగ్రాం పథకంలో భాగంగా 10వ తరగతి ఆపై తరగతులు చదివిన క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు NSDC,TASK,EGMM,MEPMA,NI-MSME ద్వారా గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామ్య సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ గారి కార్యాలయంలో సమర్పించాల్సిందిగా కోరారు. వివరాలకు సెల్. 7013032567 ను సంప్రదించాలని కోరారు.

నేడు ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాం

నవతెలంగాణ - మల్దకల్

ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాంలో బాగంగా మండలంలోని అమరవాయి, పెద్దొడ్డి మల్దకల్‌లో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాపరిషత్ అమరవాయి , ప్రాథమిక . పాఠశాల పెద్దొడ్డి, ప్రాథమిక పాఠశాల మల్దకల్‌ల నుంచి విద్యార్థులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రేయర్ నుంచి మధ్యాహ్నం వరకు (సైన్స్ ల్యాబ్స్ , గేమ్స్ రూమ్ ,గ్రంథాలయం, కంప్యూటర్ గది,తరగతి గదులు) పరిశీలిస్తారని పేర్కొన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం ఉంటుందని ఎంఈఓ తెలిపారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయం

- బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ బాసు హనుమంతు నాయుడు



నవతెలంగాణ - ధరూర్

వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయమని బాసు హనుమంతు నాయుడు అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం అల్లాపాడు గ్రామంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడికవర్ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు ను గ్రామస్తులు, వైద్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల శరీరంలో రుగ్మతలు ఉంటే తెలుస్తాయని, వాటిని ఎలా అధిగమించాలో డాక్టర్ తెలియజేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం గ్రామస్తులు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్న మెడికవర్ ఆస్పత్రి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ ప్రతాప్, ఎస్.రాము నాయుడు, వెంకటేష్ నాయుడు, రామకృష్ణ, దామోదర్, యామారెడ్డి, గోపాల్ రెడ్డి, తిరుమలేష్ నాయుడు, మద్దిలేటి, ముని మౌర్య, టీఆర్ఎస్ లీడర్ , ఆర్‌ఎంపీ రాఘవేందర్, గౌల జనార్దన్, అబ్రహం, రవీందర్, వెంకటేష్, చిన్న నరసింహ, మహేశ్వర్ రెడ్డి, ఖాదర్ భాష, భీమేశ్వర రెడ్డి, ఎరిగేరి గోవిందు, కామేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, వైద్య సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బల్గెర గ్రామానికి చెందిన చెడుకు భీమయ్య చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ బాసు హనుమంతు నాయుడు ఆయన స్వగృహాలకు వెళ్లి, భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎస్.రాము నాయుడు, భీచుపల్లి, పూడూర్ ఈశ్వర్ నాయుడు, టీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, తిరుమలేష్ నాయుడు, భరత్, మద్దిలేటి, రాధ కృష్ణ, అంజి, సామెల్, నల్లగట్టు రాముడు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

